# Lecture on Women safety

**Venue: RISE Campus**

**No.of Participants : 350**

---

National Service Scheme, RISE KRISHNA SAI PRAKASAM GROUP OF INSTITUTIONS Unit & RAGA in collaboration with State Women Rights Commission, WD&CD Dept and National Commission for Women, an interactive session has been organized in the premises of RISE campus on 28-11-2018 from 11am-3pm.

Focusing on the Child Marriage and Compulsory Registration of Marriage Act as theme, Mrs. **Nannapaneni Rajkumari garu**, chairwoman of AP state Women's Commission and Telugu Desam Party leader. She is a MLC and an official spokesperson for the TDP, as chief guest, Smt. T. Ramadevi, member of Women's Commission Member, Member Aruna, Jyothi Priya, along with her team and Director of RISE Dr A.V. Bhaskara Rao garu brought forth the program letting students to know about the child marriages, dowry and marriage registration Act.

There was great deal of enthusiasm among the students during the speech. A team of Women Commission showed their efforts to create awareness on the above theme and congratulated NSS Unit for coming forward to organize such events of social benefit and also assured to support such similar events in the days to come.

N.S.S. Programme Officer
Krishna Sai Prakasam Group of Institutions






N.S.S. Programme Officer
Krishna Sai Prakasam Group of Instit










విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి

# సమాజంలో మార్పుతోనే బాల్య వివాహాల నియంత్రణ

**❖ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాజకుమారి**

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజంలో మార్పు తీసుకురావడం ద్వారానే బాల్య వివాహాలను నియంత్రించవచ్చని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. మహిళా, శిశుసంక్షేమశాఖ, రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం సాయంత్రం బాల్య వివాహాల నిర్మూలన- వివాహ నమోదు చట్టంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నన్నపనేని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదరికం, అభద్రతా భావం, మూఢ నమ్మకాల కారణంగా చిన్న వయసులోనే వివాహాలు చేస్తున్నారని, ఆడపిల్లలు బయటకు వెళితే ఏదో జరుగుతుందనే భయంతో కొందరు తల్లిదండ్రులు బాల్య వివాహాల వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. వాటి నియంత్రణకు కుటుంబంలోనూ మార్పులు రావాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. నేటి సమాజంలో మహిళలు హిమాలయాలను అధిరోహించడంతో పాటు ఇతర రంగాల్లోనూ రాణిస్తున్నారన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని నేటితరం విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాజావెంకటాద్రి మాట్లాడుతూ సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్నా భ్రూణ హత్యలు, లింగ వివక్షపై అందరిలో చైతన్యం రావాలన్నారు. 2006 నిరోధక చట్టం ప్రకారం బాల్య వివాహాలు జరిగితే.. . అందుకు కారకులైన వారికి రెండేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధిస్తారన్నారు. 2002 చట్ట ప్రకారం వివాహ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని స్పష్టం చేశారు. తద్వారా బాల్య వివాహాలను నియంత్రించవచ్చని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సుయాజ్, ఏపీ మహిళా అభ్యుదయ సమితి అధ్యక్షురాలు టి.అరుణ, మహిళా కమిషన్ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి, ఐసీడీఎస్ పీడీ సరోజని, ఏపీడీ విశాలక్ష్మి, బాలల సంక్షేమ కమిటీ ఛైర్మన్ సీహెచ్ భారతి, హెల్ప్ కార్యక్రమ అధికారి బీవీ సాగర్, డీసీపీవో జ్యోతి సుప్రియ తదితరులు పాల్గొన్నారు. గత ఏడాది తన బాల్య వివాహాన్ని నిలుపుకొన్న కొమరోలుకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థినిని ఛైర్‌పర్సన్ అభినందించారు.

N.S.S. Programme Officer
Krishna Sai Prakasam Group of Institutions